విషయము నెం. 133 :

విషయము :- సింహపురి, వుడా నగర్ లేఔట్లులో ఆసుపత్రులు - పాఠశాలలు నిర్మించుటకు స్థలము కేటాయింపుకై - తగు నిర్ణయము గురించి.

ఎజెండా నోటు :

నగరాభివృద్ధి సంస్థ ఉడా నగర్, సింహపురి, దీక్షిత్‌నగర్‌లలో రూపొందించిన లేఔట్‌లలో భూ అధిగ్రహణ చేసిన వాటిలో అధిక విస్తీర్ణము పాఠశాలలకు, ఆసుపత్రులకు ఆటస్థలములకు మొదలగు వాటికి కేటాయించి బడియున్నది.

సదరు స్థలములను యిండ్ల స్థలములు వారు, వారి వారి యిండ్లను కట్టు కొను లోపుగా బహుళ ప్రజా ఉపయోగము నిమిత్తము ఉంచిన సదరు స్థలమును అభివృద్ధి చేయుట కొరకై కాక వాటి పై భూ అధిగ్రహణ నిమిత్తమై ఖర్చు చేసిన సొమ్మును కొంత వరకు తిరిగి రాబట్టుకొను ఉద్దేశ్యముతో 7/81, తే/15-2-1987దీ ప్రకటనలో గుర్తింపు పొందినపాఠశాల యజమానులు, ఆసుపత్రుల యజమానులు వగైరా వద్ద నుంచి ధరఖాస్తులు వేలము వేయు నిమిత్తము కోరడమైనది.

సదరు ప్రకటనకు జవాబుగా మూడు ధరఖాస్తులు మాత్రమే వచ్చినవి. అందులో రెండు గుర్తింపు పొందిన మిష్నరీ యజమానుల వద్ద నుండి, ఒకటి గుర్తింపులేని ఐ.టి.ఐ. పాఠశాల యజమాని వద్దనుంచి వచ్చి యున్నవి.

ఒకే గుర్తింపు పొందిన మిష్నరీ సంస్థ వుడా నగర్‌కు సింహపురి లేఔట్‌లలో గల పాఠశాల స్థలములకు ధరఖాస్తు చేయడమైనది. ఈ రెండు కాక మూడవది గుర్తింపుకాని ఐ.టి.ఐ. పాఠశాల యజమాని యిదివరలో ఛీఫ్ యింజినీరు గారు, వికలాంగులు అయినటువంటి శ్రీ శర్మ గారు వద్ద నుంచి మువ్వలవానిపాలెం, శివాజీపాలెం లాసన్స్ బే, ఈస్టు పాయింటు కోలనీ, సాగర్‌నగర్ లేఔట్‌లలో వెయ్యినుంచి రెండు వేలు చదరపు గజముల స్థలమును కేటాయించ వలసినదిగా కోరడమైనది.

శ్రీ శర్మ గారు కోరిన స్థలములు వేలాము వేయుటకు ప్రకటన జారీ చేయ లేదు. శ్రీ శర్మ గారికి ధరఖాస్తును అప్పటి ఉపాధ్యక్షుల వారు పంపి వేస్తూ, వారిని సదరు పాతకోలనీలలో వేయు సైటు ప్లాట్లు వేలములో పాల్గొనమని సలహా యివ్వమని ఆదేశించి యున్నారు.

సదరు ఈ ధరఖాస్తులు ప్రకటన మేరకు వేలాము వేయవలసి ఉన్నది. కాని వేలాము వేయుటకు ఎక్కువ ధరఖాస్తులు లేనందు వల్ల, వీటిని తిరిగి పంపవలెనా? లేక ఆయా లేఔట్‌లలో హెచ్.ఐ.జి. రేటు రూ.165/-లు కేటాయించబడిన స్థలములు వీరికి కేటాయించుటయా? తగు నిర్ణయము గైకొను నిమిత్తము సర్వసభ్య సమావేశము ముందుంచడమైనది.

24/10/87.

SUBJECT NO.133.

Resolved to authorise the ViceChairman, VUDA to allot sites for Hospital and schools in Simhapuri and VUDA Nagar layouts.for the three applications received.

24/10/87.
CHAIRMAN

సింహపురి, మరియు ఉడానగర్ లే అవుట్లు నందు
వచ్చిన మూడు దరఖాస్తు దారులకు విద్యాశాల
భవనములు మరియు ఆసుపత్రులు నిర్మించుటకు
స్థలములు కేటాయించుటకు ఉపాధ్యక్షులవారిని
అధికృతులను చేయుటకు తీర్మానించడమైనది.

మల్లి వెంకట. మూర్తి
24/10.